క్లుప్తంగా

అసైన్డ్ భూములకు రుణం



డిచ్‌పల్లి: అసైన్డ్ భూములు ఉండి రుణమాఫీ పొందిన, పొందలేని రైతులకు ఎకరానికి రూ.30వేలు పంట రుణం అందజేయనున్నట్లు డీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్‌నాయక్ తెలిపారు. మండలంలోని రాంపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం (సొసైటీ)లో శనివారం అధ్యక్షుడు, డీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్ అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు. సొసైటీ ద్వారా ఇచ్చిన పాత దీర్ఘకాలిక అప్పులు చెల్లించనివారికి వన్ టైమ్ సెటిల్మెంట్ చేయడానికి ఆమోదించారు. సొసైటీ సీఈవో నాగరాజు, పాలకవర్గం సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మండలస్థాయి క్రీడలు ప్రారంభం



సిరికొండ: మండల కేంద్రంలోని ప్రతిభ హైస్కూల్‌లో శనివారం 68వ ఎస్‌జీఎఫ్ మండల స్థాయి అంతర పాఠశాలల క్రీడాపోటీలు ప్రారంభమయ్యాయి. క్రీడాపతాకాన్ని ఎగురవేసి పోటీలను ఎంపీడీవో కేఆర్ మనోహర్ రెడ్డి ప్రారంభించారు. మార్చ్‌ఫాస్ట్ విజేతలకు అతిథులు బహుమతులను అందజేశారు. అనంతరం కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీల్లో విద్యార్థులు తలపడ్డారు. తహసీల్దార్ రవీందర్‌రావు, ఎంఈవో రాములు, ప్రతిభ హైస్కూల్ చైర్మన్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ హరీష్, బాకారం రవి, జలంధర్, దేగాం సాయన్న తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యానికి మించి సభ్యత్వాలు నమోదు చేయించాలి



సిరికొండ: పార్టీ నిర్దేశించిన లక్ష్యానికంటే సభ్యత్వ నమోదు చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి సూచించారు. మండల కేంద్రంలో పార్టీ సభ్యత్వ నమోదుపై శనివారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలన్నారు. అనంతరం పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు.రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, రాజేశ్వర్, పద్మారెడ్డి, నర్సింహంనాయుడు, లింబాగౌడ్, సాయాగౌడ్, రంజిత్‌రెడ్డి, సతీష్, గోపి, మారుతి, దేశ్యా, స్వామి పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



ధర్పల్లి: ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో బాలకృష్ణ సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈసందర్భంగా శనివారం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో అధికారులు, సిబ్బంది శ్రమదానం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రజలు పరిసరాల శుభ్రతపై అవగాహన ఉండాలన్నారు. జీపీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

నూతన జీపీల్లో పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయాలి



జక్రాన్‌పల్లి: కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలలో పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయాలని ఆయా పార్టీల నాయకులు కోరారు. జక్రాన్‌పల్లి తహసీల్ కార్యాలయంలో శనివారం తహసీల్దార్ కిరణ్మయి పోలింగ్‌బూత్‌ల మార్పుపై వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. పలు గ్రామాల్లో అసౌర్యంగా ఉన్న పోలింగ్ బూత్‌లను మార్పు కోసం ప్రతిపాదనలు పంపుతున్నట్లు ఆమె తెలిపారు. ఆర్ఐ ప్రవీణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు నందకుమార్, అలేఖ్య, రాజశేఖర్ విద్యార్థినులకు దంత పరీక్షలు చేశారు. క్లబ్ ప్రతినిధులు విజయానంద్, గంగాదాస్, రవీంద్రనాథ్, రాఘవేంద్రబాబు, శ్రీనివాస్ ఉన్నారు.

భగత్‌సింగ్‌కు ఘన నివాళి

స్వాతంత్య్ర సమరయోధుడు భగత్ సింగ్ జయంతిని శనివారం నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంతోపాటు ఆయా మండలాలు, గ్రామాల్లో భగత్‌సింగ్ విగ్రహాలు, చిత్రపటాలకు వివిధ సంఘాలు, పార్టీల నాయకులు, ప్రజలు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. స్వాతంత్య్రం కోసం ప్రాణాలను త్యాగం చేసిన వీరుడని కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్



నగరంలో భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న బార్ అసోసియేషన్ ప్రతినిధులు



ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..



తెయూ క్యాంపస్‌లో..



సిరికొండలో..

జీవో 25ను సవరించాలి





కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు.. కులాస్‌పూర్‌లో..

నిజామాబాద్‌అర్బన్/మోపాల్(నిజామాబాద్‌రూరల్): విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని విడుదలైన జీవో నెంబర్ 25 శాస్త్రీయంగా లేదని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సవరించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శనివారం నగరంలోని కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి ప్రశాంత్‌కు వినతిపత్రం అందజేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. జీవో 25ను సవరించిన తర్వాతనే ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలన్నారు. అలాగే ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలన్నారు. నాయకులు సత్యానంద్, సల్ల సత్యనారాయణ, శాంతన్, విజయ్ కుమార్, ఒమాజీ, సుధాం, పెంటన్న, గంగాధర్, లింగం, వెంకటరమణ, గంగప్రసాద్, దాస్, కిషన్, చంద్రశేఖర్, ఇబ్రహీం, గంగాధర్, శ్రీనివాస్, లింగన్న, జనార్దన్, ఆనంద్, బాలకిషన్ ఉన్నారు. అలాగే మోపాల్ మండలంలోని కులాస్‌పూర్, సిర్పూర్, తదితర పాఠశాలల్లో ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు.

ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ (జాక్టో) చైర్మన్ చీమల శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జిల్లాకేంద్రంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి సమావేశం నిర్వహించి మాట్లాడారు. జీవో 25ను ప్రభుత్వం వెంటనే సవరించాలన్నారు.

యూనివర్సిటీ భూములను రక్షించాలి





కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు.. మాట్లాడుతున్న ఏబీవీపీ నాయకులు

నిజామాబాద్‌అర్బన్/తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ భూములను కాపాడాలని పీడీఎస్‌యూ నాయకులు కోరారు. ఈమేరకు వారు శనివారం నగరంలోని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుకు వినతిపత్రం అందించారు. కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు తెయూకు సంబంధించిన 50 ఎకరాల స్థలాన్ని కబ్జా చేశారని ఆరోపించారు. అధికారులు స్పందించి భూకబ్జాను అడ్డుకోవాలని అన్నారు. అలాగే తెయూలో నిర్వహించిన సమావేశంలో ఏబీవీపీ నాయకులు మాట్లాడారు. వర్సిటీ ఉన్నతాధికారులు, ప్రభుత్వం స్పందించి క్యాంపస్ భూములు కబ్జాలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు రాజేశ్వర్, శివ, సాయికుమార్, పావని రాకేష్, తరుణ్ ఉన్నారు.

ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకోవాలి



అంగన్‌వాడీ సిబ్బందికి సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న అధికారులు



సిరికొండ మండలంలో..

నిజామాబాద్‌నాగారం: గర్భిణులు, బాలింతలు, చిన్నారులు ప్రతిరోజూ పౌష్టికాహారం తీసుకోవాలని మహిళా కమిషన్ సభ్యులు సూదం లక్ష్మి, డిప్యూటీ డీఎంహెచ్‌వో అంజనాదేవి అన్నారు. నగరంలోని న్యూ అంబేడ్కర్ భవన్‌లో శనివారం నిజామాబాద్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. అనంతరం సీమంతాలు, అన్నప్రాసన, వెల్ బేబీషో, వంటల పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రదానం చేశారు. అలాగే సిబ్బందికి సర్టిఫికెట్‌లు అందజేశారు. సీడీపీవో నందిని, అధికారులు ధర్మానాయక్, లావణ్య, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: మండలంలోని పందిమడుగు అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ్ అభియాన్ నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు చిన్నారులకు అన్నప్రాసన చేశారు. తల్లులకు వంటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

నిజామాబాద్ సిటీ: వివిధ శాఖల్లోని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, నాన్ పర్మినెంట్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనాలు అందించాలని సీఐటీయూ నాయకులు కోరారు. ఈమేరకు వారు శనివారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కార్మికశాఖ లెక్కల ప్రకారం 10లక్షల 20వేల మంది వలస కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. నాయకులు గణేష్, సందీప్, కార్తీక్, పవన్, బుచ్చన్న, అజయ్, సునీల్, నరేష్, అల్కానంద, నవనీత, నీలావతి, గంగాధర్, పద్మ తదితరులు పాల్గొన్నారు.



సంక్షిప్తం

పెంపుడు కుక్కలకు రేబిస్ టీకాలు



మోపాల్: నగరశివారులోని బోర్గాం(పి)లో శనివారం ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా పెంపుడు కుక్కలకు రేబిస్ టీకాలను మండల పశువైద్యాధికారి బాబూరావు ఖందారే వేశారు. వీడీసీ ప్రతినిధులు భాస్కర్‌రెడ్డి, పెంపుడు కుక్కల యజమానులు, పశువైద్య, పశు సంవర్ధకశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

డిచ్‌పల్లి: మండలంలోని కమలాపూర్ గ్రామానికి చెందిన కొట్టాల శ్రీనివాస్‌కు వైద్య చికిత్స కోసం శనివారం రూ.60వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ నాయకులు పొలసాని శ్రీనివాస్ అందజేశారు. న్యాస రాజేశ్వర్, పెద్దోళ్ల శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, ఆశారెడ్డి, గోపాల్, భూపతి ఉన్నారు.

నేడు గురుపూజోత్సవం

డిచ్‌పల్లి: నిజామాబాద్ ట్రస్మా (తెలంగాణ రికగ్నైజ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్) ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని బస్వాగార్డెన్‌లో గురుపూజోత్సవం నిర్వహించనున్నట్లు డిచ్‌పల్లి ట్రస్మా అధ్యక్షుడు విక్రాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ, భూపతిరెడ్డి, డీఈవో దుర్గాప్రసాద్ హాజరుకానున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు క్రీడాదుస్తుల పంపిణీ

సిరికొండ: మండల కేంద్రంతో పాటు గడ్కోల్, కొండాపూర్ ఉన్నత పాఠశాలలకు శనివారం వీఎంఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు వంగ మహేందర్‌రెడ్డి క్రీడాదుస్తులను వితరణ చేశారు. కొండాపూర్‌లో కిషోర్‌గౌడ్, రమేష్, నూనె రవికుమార్, రావుట్లలో ఇట్టెంపేట రఘు క్రీడాదుస్తులను వితరణ చేశారు.

కేసుల పరిష్కారం

సిరికొండ: సిరికొండ పీఎస్‌లో నమోదైన వివిధ రకాల కేసులు శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో పరిష్కారమైనట్లు ఎస్సై ఎల్ రామ్ తెలిపారు. 26 ఐపీసీ కేసులు, 344 బహిరంగంగా మద్యం సేవించడం, 85 డ్రంకెన్‌డ్రైవ్ కేసులు పరిష్కారమైనట్లు తెలిపారు.

ఖిల్లా జైలు సందర్శించిన విద్యార్థులు

మోపాల్/నిజామాబాద్ రూరల్: నగరంలోని ఖిల్లా జైలును శనివారం క్షేత్రపర్యటనలో భాగంగా సిర్పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, గుండారం ఉన్నత పాఠశాల విద్యార్థులు వేర్వేరుగా సందర్శించారు. మహాకవి దాశరథిని బంధించిన గదిని పరిశీలించారు. ఉపాధ్యాయులు కాసర్ల నరేష్‌రావు, గాయత్రి శైలేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నిజామాబాద్‌నాగారం: నగరానికి చెందిన చిలుక దేవదాసు ఇటీవల ఓ ప్రమాదంలో మృతిచెందాడు. బాధిత కుటుంబానికి శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ అభివృద్ధి కమిటీ తరఫున రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. కమిటీ ప్రతినిధులు దత్తాద్రి, రవి, వెంకటేష్, సురేందర్, స్వామి, గంగరాజు భాస్కర్ ఉన్నారు.

పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

నిజామాబాద్‌అర్బన్: నగరంలో శ్రీనగర్ కాలనీలో అనుమతి లేకుండా కొనసాగుతున్న శ్రీ చైతన్య పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శనివారం నగరంలో డీఈవో దిష్టిబొమ్మను దహనం చేశారు. నాయకులు దామ సునీల్, దుర్గ, మహేష్, అలంకార్, గణేష్ ఉన్నారు.

పాఠశాలలో బతుకమ్మ సంబురాలు



నిజామాబాద్ రూరల్: నగరంలోని విజయ్ హైస్కూల్‌లో శనివారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థినులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆడిపాడారు. అనంతరం స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. అంతకుముందు ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయిపోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.

ఎన్‌సీసీ క్యాడెట్ల రక్తదానం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని రాజారాం స్టేడియంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం, మేఘన కాలేజ్ వారిచే దంతవైద్యశిబిరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఎన్‌సీసీ క్యాడెట్లు శిక్షణ శిబిరంలో భాగంగా రక్తదానం చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ బుస్స ఆంజనేయులు, రాజేష్, అరుణ్ బాబు, విష్ణు ప్రసాద్ నాయర్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ కవిత కనిపించడం లేదు

ఖలీల్‌వాడి: ఎమ్మెల్సీ కవిత కనిపించడం లేదని జిల్లా కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు ఆదె ప్రవీణ్, కోనేరు సాయికుమార్, ఈర్ల శేఖర్ శనివారం ఒకటో టౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వో రఘుపతికి ఫిర్యాదు చేశారు. ప్రజలు చెల్లించే పన్నుతో వేతనం, అలవెన్సులు తీసుకుంటున్న ఎమ్మెల్సీ ప్రజలకు కనిపించకుండపోవడంతో తాము పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

నిజామాబాద్ రూరల్: యువజనోత్సవాలలో భాగంగా శుక్రవారం నిర్వహించిన జిల్లాస్థాయి కవితారచన పోటీలో గుండారం ఉన్నత పాఠశాల విద్యార్థిని ఆకుల కృష్ణవేణి ఎంపికైందని ప్రధానోపాధ్యాయులు అమర్ నాథ్ తెలిపారు. ఈసందర్భంగా శనివారం పాఠశాలలో విద్యార్థినిని సన్మానించారు.

జోనల్ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు..

సిరికొండ: మండల కేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులు జోనల్ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం భోజరాం, పీడీ ప్రశాంత్ శనివారం తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 30న హైదరాబాద్‌లో జరిగే జోనల్ స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. సదరు విద్యార్థులను పాఠశాలలో వారు అభినందించారు.

ఎంఈవోకు సన్మానం

డిచ్‌పల్లి: మండల ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డిని శనివారం డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. నాయకులు రాసరి పెంటన్న, బాల్‌రాజ్, చంద్రశేఖర్, అబ్దుల్ హకీం, బచ్చు రవి పాల్గొన్నారు.

తెయూ అధ్యాపకులకు..

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ అధ్యాపకులు వాసం చంద్రశేఖర్, మావురపు సత్యనారాయణ రెడ్డి సైన్స్‌అండ్ టెక్నాలజీలో చేసిన అత్యుత్తమ పరిశోధనలకు ఇటీవల ఫెలో–తెలంగాణ అకాడమీ ఆఫ్‌సైన్స్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ విభాగంలో పరిశోధక విద్యార్థులు వారిని సన్మానించారు.

కళాశాల అభివృద్ధికి సహకరిస్తాం



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామని పూర్వ విద్యార్థులు అన్నారు. కళాశాలలో శనివారం పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించారు. ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. కళాశాలకు న్యాక్ గుర్తింపు కోసం కృషిచేస్తున్నామని, ప్రతి పూర్వ విద్యార్థి తమ వంతు బాధ్యతగా సహకరించాలని కోరారు. న్యాయవాదులు రాజేందర్‌రెడ్డి, కృపాకర్ రెడ్డి అతిథులుగా హాజరై మాట్లాడుతూ.. కళాశాల అభివృద్ధికి రూ.25వేల చొప్పున ఆర్థికసాయం అందించారు. పూర్వ విద్యార్థులు, విశ్రాంత అధ్యాపకులు రవీంద్రనాథ్, శ్రీనివాస్, తెలంగాణ శంకర్, హెల్పింగ్ హాండ్స్ తదితరులు ఆర్థిక సాయం ప్రకటించారు. విశ్రాంత అధ్యాపకులు రాజేంద్ర సాగర్, నాగరాజు, వైస్ ప్రిన్సిపల్ అబ్దుల్ రఫీక్ రంగరత్నం, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులు



సిరికొండ: మండలంలోని దుప్యతండా నుంచి పాకాలకు వెళ్లే మార్గంలో, తూంపల్లి నుంచి పాకాలకు వెళ్లే మార్గంలో కోతకు గురైన రోడ్లకు శనివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు మరమ్మతులు చేయించారు. సమస్యను ఎమ్మెల్యే భూపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, మొరం పోయించి రోడ్లను చదును చేసినట్లు వారు తెలిపారు. నాయకులు రవి నాయక్, రూప్‌సింగ్, జగన్‌నాయక్, ఉపేందర్, ప్రభు, తిరుపతి, ఎంజీనాయక్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఓటరు తుది జాబితా ప్రదర్శన



నడిపల్లిలో ఓటరు జాబితాను ప్రదర్శిస్తున్న అధికారులు



జక్రాన్‌పల్లిలో..

డిచ్‌పల్లి/జక్రాన్‌పల్లి: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ కార్యాలయంలో శనివారం అధికారులు ఓటరు తుది జాబితాను ప్రదర్శించారు. ఈసందర్భంగా నడిపల్లిలో పంచాయతీ కార్యదర్శి నిట్టు కిషన్‌రావు మాట్లాడుతూ.. ఓటర్లకు అందుబాటులో ఉండేవిధంగా తుది జాబితా ప్రదర్శించినట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ జాబితాలోని పేర్లను సరిచూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రజత్ కుమార్, బిల్ కలెక్టర్లు సంతోష్, రాము, సిబ్బంది నర్సయ్య, బాబా తదితరులున్నారు. అలాగే జక్రాన్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో తుది ఓటరు జాబితాను ఎంపీడీవో సతీష్‌కుమార్ ప్రదర్శించారు. మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశం

ఖలీల్‌వాడి: జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో నేడు (ఆదివారం) కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడి ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ అక్టోబర్ 4న మొదటిసారి జిల్లాకు వస్తున్న సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలకడానికి సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్యేలు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, నియోజకవర్గ కో–ఆర్డినేటర్లు, వివిధ విభాగాల నాయకులు పాల్గొననున్నట్లు తెలిపారు.

పోగొట్టుకున్న ఫోన్ల అందజేత

ఖలీల్‌వాడి: నగర రైల్వేస్టేషన్ పరిధిలో గతంలో ప్రయాణికులు పోగొట్టుకున్న 15 ఫోన్లను రికవరీ చేసి, శనివారం బాధితులకు అందించినట్లు ఎస్సై సాయిరెడ్డి తెలిపారు. రైల్వేస్టేషన్‌లో గాని, రైలులో గాని ఫోన్లు పోతే సంబంధిత రైల్వేపోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,400	వెండి (కిలో)	94,500
22 క్యారెట్స్	72,335	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	35	50	గాజరుగడ్డ	50	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	25	50
జీరకాయ	60	90	దోసకాయ	40	60
దొండ	40	60	ఆలుగడ్డ	40	60
బీర్నీసు	60	90	గోబిగడ్డ	25	40
కాకరకాయ	40	80	గోబిపువ్వు	60	80
వంకాయ	40	60	బీట్‌రూట్	45	75
పాలకూర	50	90	కరివేపాకు	50	75
మెంతికూర	90	140	చామగడ్డ	50	75
కొత్తిమీర	60	90	గోరుచిక్కుడు	50	80
పుదీనా	60	90	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	దేవర పార్ట్-1 (తెలుగు)-9.10 12.20 3.40 7.00 10.20
స్క్రీన్-2	దేవర పార్ట్-1 (తెలుగు)- 1.30 7.30 10.40
స్క్రీన్-3	సత్యం సుందరం(తెలుగు)- 12.35 4.00 7.20 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	దేవర పార్ట్-1(తెలుగు)- 11.15 2.50 6.25 10.00
స్క్రీన్-3	మత్తువదలరా-02(తెలుగు)-12.30 3.00 6.00 9.00
స్క్రీన్-4	సత్యం సుందరం (తెలుగు) - 11.00 2.40 6.20 10.00
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	సత్యం సుందరం (తెలుగు)
నటరాజ్	దేవర పార్ట్-1(తెలుగు)
విజయ్	దేవర పార్ట్-1(తెలుగు)

కనువిందు చేస్తున్న రామడుగు ప్రాజెక్టు



ధర్పల్లి: చుట్టు పచ్చదనంతో కూడిన కొండలు, నీలిరంగు ఆకాశం మధ్యలో సన్నగా జారుతున్న జలపాతం పర్యాటకులకు కనువిందు చేస్తుంది. మండలంలోని రామడుగు ప్రాజెక్టు వద్ద శనివారం సాయంత్రం ఆకాశం నీలిరంగులోకి మారడంతోపాటు పచ్చటి కొండల మధ్య జలాశయం ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకున్నాయి. ఈ అందమైన దృశ్యాలను పర్యాటకులు తమ సెల్ఫోన్‌లో బంధించుకున్నారు.